

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 10, ఆగస్టు 2025 పేజీలు - 8


# ఉపాధిలో ఈ కేవైసీ హాజరు

## ఈ నెల15 నుంచి అమలు



నల్లగొండ, మేజర్‌న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నకిలీ హాజరుకు చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఇందుకు గాను ఈ కేవైసీ విధానం అమలు చేయనున్నారు. దీంతో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

***అక్రమాలు ఇలా..***

జిల్లా వ్యాప్తంగా 3.60 లక్షల జాబ్ కార్డులు ఉండగా, సుమారు 7.66 లక్షల మంది కూలీలు ఉన్నారు. ప్రస్తుతం పనులు చేస్తున్న వారి సంఖ్య 2.22 లక్షల మంది ఉపాధి హామీ పనులకు వస్తున్న కూలీల హాజరును నేషనల్ మోబైల్ మానిటరింగ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కొందరు క్షేత్ర సహాయకులు నకిలీ ఫొటోలను అప్‌లోడు చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. పనులకు వెళ్లకున్నా వెళ్లినట్లు, ఒకరి పేరు మీద మరొకరు వెళ్తున్నట్లు నమోదు చేస్తున్నట్లు తేలింది. మరోవైపు సామాజిక తనిఖీల్లో అక్రమాలు బయట పడటం, రికవరీలు చేయడం జరుగుతున్నా మార్పు కనిపించడంలేదు. వీటిని అరికట్టేందుకు కేంద్రం ఎన్ఎంఎంఎస్ యాప్‌ను తీసుకొచ్చింది. దీనిని సైతం దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించారు. ఇతర చిత్రాలతో పాటు పని చేయకపోయినా చేసినట్లు అప్‌లోడ్ చేస్తున్నట్లు తేలింది. దీంతో కూలీలకు ఆశించిన స్థాయిలో వేతనాలు రావడంలేదు.

***ఈ కేవైసీ విధానం త్వరలో అమలు...***

ఈ కేవైసీ విధానం ద్వారా హాజరు తీసుకునే ప్రక్రియను ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పద్ధతి ప్రకారం పనులకు వచ్చిన వెంటనే కూలీల ఫొటోలు తీసి అప్‌లోడు చేస్తారు. నాలుగు గంటల తర్వాత మరో సారి ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తారు. ఒకే వ్యక్తి ఈ రెండు ఫొటోలలో ఉంటే వేతనాలు మంజూరు అవుతాయి. లేదంటే వేతనాలు నిలిపివేస్తారు. ఈ విధానంపై సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. ఇది అమలైతే నకిలీ హాజరుకు అవకాశం ఉండదు. వేతనాల చెల్లింపుల్లోనూ న్యాయం జరుగుతుంది.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన

## – ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన అందుతుందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన కోట శ్రీనుకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కును శంకర్ నాయక్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 2లో



### స్థానికం కోసం పార్టీల...

# ఎదురుచూపులు...!!

## - తేలని బీసీల 42 శాతం రిజర్వేషన్

## - స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే ప్రధాన రాజకీయ పార్టీల ప్రకటన

## - అన్ని పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్

***నల్గొండ జిల్లా బ్యూరో***

స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల వ్యవధిలో నిర్వహించాలని స్థానిక సంస్థల ఎన్నికలకు ఆలస్యముఎందుకు అని రాష్ట్ర హై కోర్ట్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎన్నికలు మూడు నెలల్లో నిర్వహిస్తామని హైకోర్టుకు తెలిపింది. మరోవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి అసెంబ్లీలో తీర్మానం చేయడంతో పాటు దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర పలు పార్టీలతో ధర్నా నిర్వహించారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ విషయమై ఎలాంటి చట్టం తేకపోవడంతో బీసీల రిజర్వేషన్ ఎటు తేలలేదు. భారతీయ జనతా పార్టీ కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. కేంద్రాన్ని ఒప్పించే బాధ్యతలను కూడా తప్పకుండా తీసుకుంటామంటూ తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వేస్తున్న మంత్రులు సైతం పేర్కొంటున్నారు. నల్గొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, 33 జెడ్పిటిసిలు, 353ఎంపీటీసీలు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఎన్నికల్లో పూజ చేసే ఆశావాహులు బీసీ రిజర్వేషన్ల 42 శాతం లెక్క తేలిన తర్వాతనే ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వం



ప్రకటించిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలంటూ కామారెడ్డి సభలో డిక్లరేషన్ ఇచ్చారు.కామారెడ్డి సభ బిసి డిక్లరేషన్ సభగా ప్రకటించారు. కానీ తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించారు. అనుకున్నట్లుగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 42 శాతం మిగతా 2లో




# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు



కోదాడ, మేజర్‌న్యూస్ : వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కోసం కిట్స్ కళాశాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ కళాశాలలో చదివే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఒకటి రెండు సంవత్సరాలుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పై కొద్దిమంది అవినీతి ఆరోపణలను తరచుగా చేస్తున్నారు, కానీ దానిని రుజువు చేయుటకు అవకాశాలు వచ్చినా వాటిని వినియోగించుకోకుండా మరలా మరలా ఆరోపణలు చేయడం వలన కోదాడ పరిసర ప్రాంతాలలోని బాలికల విద్యా వికాసానికి, అభివృద్ధికి అవరోధంగా ఈ ఆరోపణలు నిలుస్తాయని అన్నారు. ఎవరినైతే ఈ అవకతవకలకు, అవినీతికి బాధ్యులుగా భావిస్తున్నారో వారు నిజ నిర్ధారణకు రమ్మని పిలిచినప్పుడు ఆ అవకాశాన్ని ఫిర్యాది దార్లు ఎందుకు వినియోగించుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు. నిజంగా అవినీతికి, అవకతవకలకు పాల్పడడం, నిబంధనలు పాటించకపోవడం మాత్రమే ఆరోపణలకు కారణాలు అయితే చట్ట ప్రకారం, చట్ట పరిధిలో పరిష్కారాన్ని కనుగొనాలి. అలా కాకుండా వ్యక్తిగతంగా వారి కుటుంబాలను అంతం చేసే వరకు వెళ్లడం అనేది అత్యంత నికృష్టమైన చర్య అని భావిస్తున్నానన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ గత రెండు రోజులుగా కుటుంబ సమేతంగా ఈ ఆరోపణలకు సమాధానం చెప్పుటకు, అపోహలను నివృత్తి చేయుటకు తన సమయాన్ని కేటాయిస్తూ ఒక ప్రదేశంలో నిరీక్షించడం అనేది సమస్య పరిష్కార మార్గానికి దారి చూపిస్తుందన్నారు.ఆరోపణలు చేస్తున్నవారు వారు అట్టి అవకాశాన్ని వినియోగించుకోకపోవడాన్నీ ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదన్నారు. ఏ దురుద్దేశం లేకపోతే ఆ సమయంలో మధ్యవర్తులను తీసుకొని వెళ్లి ఆరోపణలలోని నిజాయితీని నిరూపించు కున్నట్లయితే బాగుండేదన్నారు. దయచేసి ఇప్పటినుంచైనా ఆ కళాశాలపై అసంబద్ధమైనటువంటి ఆరోపణలను బహిరంగంగా చేసి తద్వారా ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల బాలికల ఉన్నత విద్యకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.

# రైతుల గోడు పట్టించుకోని అధికారులు

## చిన్న మాదారం, గోవిందన్నగూడెం, మరుపాక, ఎర్రగూడెం, చుట్టుపక్కల గ్రామాలు రైతులు ఆవేదన



హాలియా, మేజర్ న్యూస్ : నిడమనూరు మండల పరిధిలోని ఏ ఎం ఆర్ పి ( ఎల్ ఎల్ సి, ఎస్ ఎల్ బి సి ) డి -22, 47775 కిలోమీటర్ వద్ద గల చిన్న మాదారం, ఎర్ర గూడెం, గోవిందన్న గూడెం, మార్పాక, మధ్య కుడివైపు గల కెనాలు అసంపూర్తిగా తీయబడి ఉన్నది, ఇట్టి కాల్వను ప్రతి సంవత్సరము నాగార్జునసాగర్‌లో నీళ్లు నిండినప్పుడు నీటిని విడుదల చేయబడుతుంది, ఇలా అసంపూర్తిగా ఉన్న కాలువలను పూర్తి చేయకుండా నీటిని విడుదల చేయటం వలన నీళ్లు ఎటు పోలేక కట్టలు తెగి రైతుల తోటల మీద,నాటు వేసిన పొలాల మీద ఉధృతంగా ప్రవహించడం వలన తోటలు జాలుపట్టి వరాలు తెగి పొలాలు కొట్టుకపోయినాయి, దీనివలన రైతులకు చాలా నష్టం జరుగుతున్నది, రైతులు ఎన్నిసార్లు అధికారులకు మొర పెట్టుకున్న పట్టించుకోవటం లేదు, పై అధికారులు వెంటనే స్పందించి అసంపూర్తిగా మధ్యలో నిలిపివేసిన కాలువ పనులను పూర్తి చేసి ఈ సబ్ కెనాల్ కు ఉన్న గేట్లను సరిచేసి రైతులకు న్యాయం చేయగలరని రైతులు కోరుచున్నారు.

# మేలు చేస్తే జై కొడతాం- మోసం చేస్తే తిప్పి కొడతాం

## - బీసీలను మోసం చేసే పార్టీలకు పుట్టగతులుండవు

## - శివశంకర్ 96వ జన్మదిన సెమినార్‌లో జూలూరు గౌరీశంకర్



కోదాడ, మేజర్‌న్యూస్ : బీసీలను మోసం చేసే పార్టీలకు పుట్టగతులుండవని తేల్చి చెప్పే సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమీషన్ సభ్యులు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ హెచ్చరించారు. బీసీలు ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయాలను దక్కించుకునేందుకు చేసే బీసీ సామాజిక ఉద్యమానికి అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి తమ చైతన్యాన్ని చాటుకోవాలన్నారు. శనివారం కోదాడలోని శాంత ఉద్యోగుల కార్యాలయంలో "ఆలోచనాపరుల వేదిక" ఆధ్వర్యంలో పి.శివశంకర్ 96వ జన్మదినోత్సవం సందర్భంగా "బీసీల కోసం శివశంకర్" అన్న సెమినార్ లో జూలూరు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలను మోసం చేసే రాజకీయ పార్టీలకు చరమగీతం పాడే చైతన్య ఉద్యమంగా బీసీ ఉద్యమం బలపడుతుందన్నారు. మేలు చేస్తే జై కొడతాం, మోసం చేస్తే తిప్పి కొడతామనే దశకు బీసీ ఉద్యమం పదునెక్కిందని తెలిపారు. ఇది కులపోరాటం కాదని బీసీల ఆత్మగౌరవ పోరాటమని చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను సంపూర్ణంగా అమలు జరిపేదాకా రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు అడగటం కాకుండా ఆ తరహాలో కేంద్రంతో పోరాటం కూడా చేయాలన్నారు. 69 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నాకే డిల్లీ నుంచి తమిళనేతలు తిరిగివచ్చారని, తెలంగాణ ప్రభుత్వం కూడా అదేవిధంగా పోరాడాలని కోరారు. బీసీ, ఎంబీసీ, సంచార జాతులకు వాళ్ళ జనాభా దామాషా పద్ధతిలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీ.పి.మండల్ కమిషన్ ను వేసింది జనతాపార్టీ అయితే దాన్ని అమలు చేసింది జనతాదళ్ ప్రధాని వి.పి.సింగ్ అని తెలిపారు. నేరం చేసినవాళ్ళే న్యాయం చేస్తున్నట్లు నటించే పార్టీల అసలు రంగును తెలుసుకుని బీసీ ఉద్యమం అడుగులు వేయవలసి ఉందని తెలియజేశారు. బీసీల కులజాబితా తయారు చేయటానికి, బీసీలకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కోసం రెండు దశాబ్ధాలు కేంద్ర మాజీ మంత్రి పి.శివశంకర్ చేసిన కృషిని సోదాహరణంగా వివరించారు. బీసీ పట్టిక తయారు చేయటానికి, బీసీ రిజర్వేషన్ల కోసం 5గురు ముఖ్యమంత్రులతో శివశంకర్ చేసిన పోరాటం అసమాన్యమైనదని పేర్కొన్నారు. ఇంద్ర సహానీ కేసు విషయంలో, మండల్ కమీషన్ అమలుకు అనుకూలంగా వచ్చిన తీర్పులో కూడా శివశంకర్ సలహాలు, సూచనలు ఉన్నాయన్నారు. బీసీల కోసం అలుపెరుగని కృషి చేసిన శివశంకర్ మరో బి.పి.మండల్ అని జూలూరు అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి పాలేటి నాగేశ్వర రావు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరరావు, రామిశెట్టి రామకృష్ణ, పందిరి నాగిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, పాలేటి రామారావు, ఆవుల రామారావు, పుప్పాల కృష్ణమూర్తి, బడుగుల సైదులు, ఉయ్యాల నరసయ్య, డి.ఎన్.స్వామి, డాక్టర్ బ్రహ్మం, బొల్లు రాంబాబు, హరి కిషన్, కస్తూరి రాములు, శ్రీనివాస్, బత్తుల ఉపేందర్, మొదలగు వారు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : ఆగస్టు 11వ తారీకు సోమవారం న తలపెట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పుష్పలత శనివారం ఒక ప్రకటనలో కోరారు. అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3568 మంది పిల్లలకు ఈ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు అరమాత్ర రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు 400 మిల్లీగ్రాముల ఒక మాత్ర పొడి చేసి ద్రావణంతో ఇవ్వాలని మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రామ్‌ల మాత్రను నమిలించి మింగించి పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఖాళీ కడుపుతో ఈ మాత్రను ఇవ్వవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క పిల్లలను ముందు రోజే గుర్తించి కార్యక్రమంలో పాలు పంచుకునేలా చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.

# ఈదుల వాగు వంతెన నిర్మాణాన్ని తక్షమే పూర్తి చేయాలి

## - జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః నేలపట్ల, వర్కట్‌పల్లి గ్రామాల మధ్యలోఉన్న ఈదుల వాగు వంతెన నిర్మాణాన్ని తక్షమే పూర్తిచేయాలిని సిపిఎం జిల్లాకార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం పోరు బాట కార్యక్రమంలో భాంగంగా ఇటివల అకాల వర్షంచే ఈదుల వాగు వంతెనను సందర్శించి మాట్లాడారు. ఈదుల వాగు వంతెన కూలడం చేత గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురువారం వర్షానికి వరుదలో కొట్టుకొని పొయిన బైకులు, కార్లు, పాఠశాలకి వెళ్ళలేక విద్యార్థులు, పొలాలకి వెళ్ళలేక రైతులు వాగు దాటలేక తీవ్ర ఇబ్బందికి గురౌతున్నారన్నారు.నాణ్యత లేని వంతెన నిర్మాణం నిర్మించడం వల్ల అకాల వర్షనికి కూలిపొయిందన్నారు. తక్షణమే వలిగొండ, చౌటుప్పల మండలలా మధ్యలో వంతెన నిర్మాణ రోడ్డు సమస్యను భువనగిరి ఎమ్మెల్యే, మునుగోడు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆర్‌డిఓ స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బురుగు క్రిష్ణారెడ్డి, గంగదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, తడక మోహన్, సంజీవ, బక్కయ్య, బత్తుల శంకర్, బుట్టి క్రిష్ణ, మల్లేషం, భాను, నవీన్ తదితరులు పాల్గోన్నారు.

# స్థానికం కోసం పార్టీల... ఎదురుచూపులు...!!

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్ తెరపైకి రావడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలంటూ వాటిని అమలు చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద 72 గంటల నిరాహార దీక్ష చేపటగా కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్రం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయార్థమవుతూనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేసి తీరాల్సిందే అంటూ బిజెపితో పాటు వామపక్ష పార్టీలు పట్టుబడుతున్నాయి. స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రిజర్వేషన్ కూడా అమలు చేయాలని పట్టుబడుతున్నారు. వివిధ రాజకీయ పార్టీలో ఉన్న బీసీ నేతలు సైతం 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థలు ఎన్నికల్లోనే అమలు చేయాలని గట్టి పట్టుబడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పనిసరిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ పేర్కొంటుంది. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మూడులోకి వెళ్ళగా అన్ని ప్రధాన పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని స్పష్టం చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలను 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేసి చూపించినే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆర్ గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారంటూ స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలను వస్త్రాలుగా ప్రచారం చేస్తామని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేసేందుకు సిద్ధమవుతుంది. నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రావు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే బరిలో ఉంటుందని స్పష్టం చేశారు. ఏదేమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు పోటీ చేసే ఆశావాహులు బీసీల 42% రిజర్వేషన్లు తేలేది ఎప్పుడని ఎదురుచూస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాకునూరి బసవయ్యగౌడ్, మాలి కాంతారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహబూబ్‌అలీ, చలపతిరావు, కోటేశ్వరరావు, లక్ష్మణ్‌గౌడ్, జవహర్, నెహ్రూ,నాగరాజు, హరీష్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# భారత యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలో భారత యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. నాగార్జునసాగర్ నియోజక వర్గం అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి చెట్ల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం మాట్లాడుతూ దేశంలో ఎంతో మందిని నాయకులని తయారుచేసి దేశంనికి సేవ చేసే అవకాశం యూత్ కాంగ్రెస్ నాయకులకి లభించింది అని తెలిపారు, అలాగే ఈరోజు తెలంగాణ రాష్ట్ర లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలు ప్రతి గడప కు చేరే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు తెలియజేస్తు పార్టీని మరింత బలోపేతం చేయాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీ హరినాయక్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేకల శ్రీకాంత్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీలు నకిరేకంటి సైదులు, అయితేగోని మధు, వసంత్, మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కొత్త నాగరాజు,బొంగరాల జానయ్య, గుండెబోయిన వేణు గౌడ్, కరెడ్ల నరసింహ, రేపాకుల సాయికుమార్, సోషల్ మీడియా వారియర్స్ మద్దాల భాను, మధు , షకీల్, రమేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రంజిత్, వైస్ ప్రెసిడెంట్ నగేష్, సురభినరేందర్, అజ్జు, తిరుమలగిరి యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంజి పాల్గొన్నారు.

**నేరడుగొమ్ము :** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,రాష్ట్ర



ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్,దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశానుసారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేరడుగొమ్ము మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నేరడుగొమ్ము మండల అధ్యక్షులు నీలం ఆంజనేయులు యాదవ్ అధ్యక్షతన ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి యువజన నేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువజన కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్యుఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు పాల్గొని యువజన కాంగ్రెస్ విశిష్టతను తెలియజేస్తూ యువ నాయకత్వం అంత సంఘటితంగా ఉంది పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ సోషల్ మీడియా నాగటి హరీశ్, మండల ప్రధాన కార్యదర్శి రహీమ్ పాషా,యువజన కాంగ్రెస్ నేతలు కుంభం రామకృష్ణ గౌడ్,ఈద నాగరాజ్,కనకటి కృష్ణ, మస్క శ్రీను,కేతావత్ కార్తీక్, విజయుడు,అన్నేపాక మల్లికార్జున,కొత్తపల్లి సైదులు,కొట్టేపాక ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో 65వ జాతీయ



యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారము యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యార సందీప్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ చేరాల సుధీర్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వర్కల భాను, అసెంబ్లీ సెక్రటరీ జినుకల కుమార్, టౌన్ ప్రధాన కార్యదర్శి సురేష్,మండల్ వైస్ ప్రెసిడెంట్ గణేష్, జనరల్ సెక్రెటరీలు మహేష్, పెంట నవీన్, భాను, శ్రీరామ్,ఎన్ఎస్ యూఐ ప్రెసిడెంట్ అరుణ్,నాయకులు సామల సుధాకర్, పెద్దల సన్నీ, చేరాల మహేష్,సచిన్,శివ,వంశీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే స్ఫూర్తితో గురుకుల పాఠశాలలకు సామాగ్రిని పంపిణీ

## మేకల ప్రమోద్ రెడ్డి

**- తన సొంత ఖర్చులతో రూ.40 వేలతో 20 సీలింగ్ ఫ్యాన్లు 20 ఎల్ఇడి ట్యూబ్ లైట్లు అందజేత**

**- కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గురుకుల విద్యార్థినులు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి జన్మదినం, యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాల తోపాటు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి సోదరి ప్రశాంతి జన్మదినం సందర్భంగా శనివారం మునుగోడు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం, బోడంగిపర్తిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర విద్యాలయాలకు, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి తమ స్వంత నిధులతో రూ.40,000 వ్యయంతో 20 సీలింగ్ ఫ్యాన్లు, 20 ఎల్ఇడి ట్యూబ్ లైట్లు అందజేశారు. అలాగే విద్యుత్ అంతరాయం జరిగినా హాస్టల్ విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండటానికి 20 ఛార్జింగ్ లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా బాలికల విద్యాలయంలో విద్యార్థినులు పలువురు నాయకులకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బోడంగిపర్తి పాఠశాల విద్యార్థులు కేక్ కట్ చేసి కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బానబోయిన రాము యాదవ్, మునుగోడు మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. అన్వర్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, మునుగోడు మండల యూత్ అధ్యక్షుడు బెల్లి పూర్ణచందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, జనిగల ముత్యాలు,సాగర్, గ్రెగొరీ, తీర్పారి ఆంజనేయులు, తిగుల్ల స్వామి, రసమల్ల వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న, కట్కూరి మహేష్,లవ్ కుమార్, ఈద పవన్, దుబ్బా ప్రభాకర్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 6 క్వింటాల నల్ల బెల్లం స్వాధీనం

## ట్రాలి ఆటో శివ కుమార్ పై కేసు నమోదు

## నల్లబెల్లం అమ్మితే కఠిన చర్యలు

## చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలో ఎవరైనా నల్ల బెల్లం అమ్మిన, సారా తయారుచేసిన, సారా తయారీ వస్తువులు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు. పోలపల్లి రాంనగర్ సాగర్ హైవే పై తనికి చేస్తుండగా ఆరు క్వింటాళ్ల నల్ల బెల్లం ట్రాలి ఆటోలో తరలిస్తుండగా బెల్లాన్ని స్వాధీనం చేసుకొని రమావత్ శివకుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

# మంత్రోచ్ఛారణలతో సామూహిక గాయత్రీ ధారణ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని శివాలయంలో చిట్యాల భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని పద్మశాలి కులస్తులు శనివారం గాయత్రీ ధారణ మహోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించారు. మంత్రోచ్ఛారణలతో సామూహిక గాయత్రీ ధారణ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడు శివాలయంలో పద్మశాలీలు హాజరై గాయత్రీ ధారణ కార్యక్రమంలో పాల్గొని కొత్త యజ్ఞోపవీతం ధరించి గాయత్రి మంత్రాన్ని జపిస్తారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, చేపూరి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, గంజి కృష్ణయ్య, మిర్యాల ప్రకాష్, వలకీర్తి రమేష్, జెల్లా సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, గంజి అంజయ్య, మిర్యాల సత్యనారాయణ, తడక మురళి, గంజి గోవర్ధన్, గంజి యాదగిరి, మిరియాల గోవర్ధన్, గుర్రం బిక్షపతి, కస్తూరి కృష్ణమోహన్, మిరియాల గోపాల్, రచ్చ దామోదర్, సంగిశెట్టి మనోహర్, పిల్లలమర్రి కృష్ణ, సంగిశెట్టి పురుషోత్తం, తాటి సాయి వర్ధన్, సంగిశెట్టి సదానందం, బడుగు శివ, మిరియాల వెంకటేశం, గంజి తులసి, మిరియాల ఆంజనేయులు, సంగిశెట్టి నరసింహ, గండూరి శ్రీనివాస్, సూరేపల్లి సత్యనారాయణ, గంజి గోపాల్, గండూరి రమేష్, వనం దశరథ, మిరియాల అశోక్, పున్న వెంకటేశం, గుజ్జరి యాదగిరి, ఈపూరి ఉపేందర్, తడక కృష్ణ, గుజ్జరి వెంకటేశం, గంజి రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ నాయకులు జింజిరాల సైదులు తల్లి తిరుపతమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి అజీజ్‌పాషా,సమ్మెట సుబ్బరాజు, రామ్మూర్తి,బొడ్డు గోవింద రావు,కోల మట్టయ్య,ముశం సత్యనారాయణ,బంటు సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



బిజెపి సీనియర్ నాయకులు వెంకట్రామయ్యకు రాఖీ కడుతున్న ముస్లిం మహిళ.

కోదాడ, మేజర్‌న్యూస్ : అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ఆత్మీయతకు అనురాగానికి ప్రతికగా ఉన్న రక్షాబంధన్ వేడుకలను శనివారం కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాలలో ఉండే అక్కలు, చెల్లెలు వారి వారి సోదరుల వద్దకు వచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అభిమానాన్ని చాటుకున్నారు. రక్తసంబంధం కలిగిన అక్క చెల్లెలు అన్నతమ్ములేక ఆత్మీయత కలబోత కుమార్ పేరుగా ఉన్న కులాలకు మతాలకు అతీతంగా సోదరీమణులు రాఖీలు కట్టారు. చిన్న పెద్ద తేడా లేకుండా రాఖీలు కట్టుకొని సోదరా భావాన్ని చాటుకున్నారు. బిజెపి సీనియర్ నాయకులు కనకాల వెంకటరామయ్యకు ఆయన సొంత గ్రామం తమ్మరకు చెందిన ముస్లిం మహిళ రాఖీ కట్టి తన సోదర భావాన్ని దాటుకుంది.

**పర్యావరణ ఉద్యమకారుడి ఆధ్వర్యంలో**




చెట్టుకు రాఖీ కడుతున్న పర్యావరణ ఉద్యమకారులు

వృక్షసంపద పట్ల ప్రేమబంధం పెంచుకుని వాటి సంరక్షణ చేపడితేనే జీవకోటి మనుగడ సాధ్యమవుతుందని పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీ నారాయణ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా పట్టణంలోని అశోక్ నగర్ వద్ద ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్టుకు రాఖీ కట్టారు. తోబుట్టువుల ప్రేమకు రక్షాబంధన్ కాగా మానవజీవకోటి మనుగడకు వృక్షాబంధనం ప్రతి ఇంట్లో నిర్వహించుకోవాలన్నారు. ఆయన వెంట సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్, ఆవుల శివప్రసాద్, షేక్ షరీఫుద్దీన్ ఉన్నారు.




**తిరుమలగిరి :** రాఖీ పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌ను తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్ కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

**నేరేడుచర్ల :** మున్సిపాలిటి నందు చిన్నారులకు, వాహనదారులకు బిఆర్ఎస్



నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ రాఖీలు కట్టి వారికి గిఫ్ట్‌గా హెల్మెట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం వలన దే శవ్యాప్తంగా 400 మంది ద్విచక్ర వాహన ప్రమాదాల్లో మరణిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఒంటెద్దు పిచ్చిరెడ్డి, జిలకర్ర రామస్వామి,రాంసైదులు,షేక్ ఇంతియాజ్,చికలరాజు శ్రీను,షేక్ నాగుల్‌మీరా,తక్కెళ్ల నాగార్జున, జింకల భాస్కర్, సారెడ్డి సుబ్బారెడ్డి,కనుకు జోసెఫ్,రాపోలు ఫిలిప్ పాల్గొన్నారు.



**హాలియా :** హాలియా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి పూజా కార్యక్రమం రాఖీ పౌర్ణమి కార్యక్రమం రామాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కుక్కడాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్, బోడ నారాయణ,సలహాదారులు కొంగరి రమణయ్య, కొంగరి రవీందర్, శివాలయం అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, పద్మశాలి యువజన సంఘం గద్దె నాగరాజు, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** మండలంలోని రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల చెందిన విద్యార్థులు



రక్షాబంధన్ వేడుకను పురస్కరించొని ముందుగా తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో మునయ్యకు, మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డికి ఆ చిన్నారులు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



**మిర్యాలగూడ టౌన్ :** రాఖీ పండుగ సందర్భంగా మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆయన నివాసంలో ఆయన అక్క మంజుల రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ రాఖీ పండుగ అనగా రక్షాబంధం ఈ పండుగ అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్లు ఎంతో ప్రేమ గా ఆప్యాయంగా జరుపుకునే గొప్ప పండుగ రాఖీ అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో సోదర సోదరీ భావంతో అంతా కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు.



**గుర్రంపోడ్ :** అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక అయిన రాఖీ పూర్ణిమ పర్వదినం సందర్భంగా శనివారం హైదరాబాదులోని మంత్రుల సముదాయంలో మంత్రి సీతక్కతో పాటు కలిసి గుర్రంపోడ్ మండల మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డిని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి అభినందించారు. సోదర భావంతో మహిళామణులు తనకు రాఖీ కట్టినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

**మోత్కూర్ :** శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో మోత్కూర్ పద్మశాలీల ఆధ్వర్యంలో శనివారం రాఖి, జంధ్యాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. తమ కుల దైవాలకు ప్రత్యేక పూజలు చేశారు. మంత్రోచ్చారణతో కొత్త జంధ్యాలు ధరించారు. అనంతరం రాఖీలు కట్టుకొని ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ మార్కండేయ దేవస్థాన ట్రస్ట్ ఉపాధ్యక్షులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, మున్సిపాలిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు కూరపాటి రాములు,నాయకులు కొక్కుల సత్యనారాయణ, వంగరి రాములు, సత్యనారాయణ,పోచం హరిప్రసాద్,పెండం నరహరి, ముషం శ్రీనివాస్, గంజి రాములు, పోచం శ్రీనివాస్, చిందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మోత్కూరులో యజ్ఞోపవీత ధారణ.........**

మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో మోత్కూరు మండల, పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పంతులు సూరిబాబు శర్మ చే మంత్రోచ్చారణతో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి చిత్రపటానికి పూల మాల వేసి గాయత్రి ధారణ జంధ్యాల పౌర్ణమి యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం బిక్షపతి, మంచే గోవర్ధన్,నల్ల యాదగిరి, గుండు ప్రసాద్, అనభత్తుల వెంకన్న, తాటి లక్ష్మణ్, పసునూరు చంద్రయ్య,మసురం కృష్ణయ్య, జిల్లా రవీందర్, వేముల నారాయణ, వంగరి యాదగిరి,చిలుక రాములు, గుర్రం అంబదాసు, పగడాల లక్ష్మీనర్సు, చిట్టిప్రోలు శంభులింగం,గంజి గోవర్ధన్, బొల్లం చంద్రశేఖర్, కస్తూరి వీరస్వామి, కస్తూరి లక్ష్మయ్య,ఏల ఉప్పలయ్య, దోర్న సత్తయ్య, జిల్లా సత్తయ్య, పోచం వాసుదేవ్, నరహరి, దుస్స నవీన్ పాల్గొన్నారు.



**చండూరు :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండుగలలో అతి ముఖ్యమైన పండగ





రక్షాబంధనని అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక అని ఓకే తల్లి కడుపులో జన్మ పొందిన ఇద్దరూ అన్నా చెల్లెలు రాఖి పండుగతో కుటుంబ సమేతంగా ఘనంగా నిర్వహిస్తూ తమ కుటుంబ సభ్యులైన అన్నయ్యకు ఎప్పుడెప్పుడు రాఖీ కట్టాలని ఎదురుచూసే అతి ప్రాముఖ్యమైన రాఖీ పండగ అని తెలిపారు రక్షాబంధన్ అనంతరం స్వీట్లు మిఠాయిలు తినిపించుకుంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు అక్కాచెల్లెళ్లకు రాఖి సందర్భంగా తమకు తోచిన గిఫ్టులు నగదు రూపంలో అందించి వారి దీవెనలు పొంది కుటుంబమంతా సంతోషంగా కాలక్షేపం చేసే పండుగ రాఖీ పండగ సంతోషం వ్యక్తం చేశారు.



**రాజపేట :** సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను రాజపేట మండలంలోని ప్రజలంతా శనివారం ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది.



రక్షాబంధన్ సందర్భంగా పంచాయతీరాజ్, శ్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ను ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజ నరేష్ ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతక్క రాఖీ కట్టి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేష్ చేనేతమగ్గం పై తయారుచేసిన చీరలను మంత్రికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజ కరుణాకర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** రాఖి పండుగ సందర్భంగా చిట్యాల పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్‌కు ఆయన స్వగృహంలో సోదరి ఉస్మానియా యూనివర్శిటీ జేఏసీ నాయకురాలు, మాజీ పి.డి.ఎస్.యు అధ్యక్షులురాలు తెలంగాణ ఉద్యమకారురాలు బోయినపల్లి కవిత కూతుర్లు ప్రేక్షశ్రీ, శ్రీనికతో కలిసి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లల్ల, అక్క తముళ్ల అనుబంధానికి, ఆత్మీయ అనురాగలకు ప్రతీక రాఖి పండుగ అని, ప్రతి సంవత్సరం రాఖీ పండుగను జరుపుకోవడం ఎంతో మాటల్లో చెప్పలేని సంతోషం కలుగుతుందని కవిత అన్నారు.



# ఘనంగా రక్షాబంధన్






నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు రక్షాబంధన్ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కా, చెల్లెల్లు, అన్నా తమ్ముళ్లకు రాఖీలను కట్టి మిఠాయిలు తినిపించి తమ ప్రేమానురాగాలను చాటి చెప్పారు. ఈ పండుగను పురస్కరించుకుని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డికి తన సోదరి విజయలక్ష్మి రాఖీ కట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కి తన సోదరి లత రాఖీ కట్టారు.పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ తన సోదరునికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి అన్నా చెల్లెళ్ల అనురాగ బంధాన్ని తెలియజేశారు.మాజీ ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి లు మండల పోలీస్ స్టేషన్ లోని పోలీసు సోదరులందరికీ రాఖీలు కట్టి సోదర భావాన్ని పెంపొందింప చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న చెల్లెల అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక ఈ రాఖి పండుగ అని,ఈ పండుగకు కుల,మత,వర్గ బేధాలు ఏమీ లేవంటూ ప్రతి ఒక్కరు సోదర భావంతో రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకువచ్చుని పేర్కొన్నారు.ఈ వేడుకలలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పెద్దలు, అక్క చెల్లెలు, అన్నదమ్ములు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** అన్నా, చెల్లెళ్ళు, అక్కాతమ్ముల ఆత్మీయ బంధాన్ని చాటే పండుగ రక్షా



బందన్ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అన్నారు.రక్షాబందన్ సందర్భంగా శనివారం నాడు నగేష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అంతా రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నేళ్ళు ఐనా సోదరి, సోదరీమణుల మధ్య ఆప్యాయత అనురాగాలు చెక్కు చెదరకుండా ఉండేందుకు రక్షా బందన్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా నగేష్ సోదరీమణులు రేణుక, ఎల్లమ్మ, గౌరమ్మ లు ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

**మునుగోడు :** మండలంలోని జక్కలివారి గూడెం గ్రామానికి చెందిన రావుల శ్రీను చిన్నతనం నుంచి చెట్లపై మక్కువ.చుట్టూ పక్కల ఎవరైనా చెట్లను నరికివేస్తే తట్టుకోలేదడు. వారికి తనదైన శైలిలో పకృతి గురించి తెలుపుతూ చెట్లను నరికివేయకుండా కాపాడుతున్నాడు.అలాంటి ప్రకృతి ప్రేమికుడు శనివారం రక్షాబంధన్ పర్వదినాన్ని వినూత్నంగా జరుపుకుని అందరి ప్రశంసలు పొందుతున్నాడు. చెట్లు మనకు ఆక్సిజన్‌ను అందించే జీవితాధారమని భావించిన ఆయన, వాటిని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ప్రకృతిపై మొక్కవోని సంకల్పంతో తన ఇంటిలో నర్సరీని ఏర్పాటు చేసుకొన్నాడు.నర్సరీలో పెంచుకున్న ఉన్న చెట్లకు స్వయంగా రాఖీలు కట్టారు. “అక్కాచెల్లెళ్ల బంధాన్ని కాపాడే రాఖీ పండుగలా, మనుషులూ ప్రకృతితో బంధాన్ని కాపాడుకోవాలనీ కోరారు. చెట్లను



నరికి వేయకుండా, వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు శుభ్రమైన గాలి, ఆరోగ్యవంతమైన వాతావరణం అందించవచ్చు” అని సూచించారు. ప్రకృతిని కాపాడే ఈ వినూత్న ఆలోచన స్థానిక ప్రజల్లో చైతన్యం కలిగించింది. పలువురు యువకులు, విద్యార్థులు కూడా ఆయనతో కలిసి చెట్లకు రాఖీలు కట్టి, వాటి సంరక్షణకు అంకితభావం వ్యక్తం చేశారు.

**కనగల్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని




శనివారం రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి స్వంత ఊర్లుకు ప్రయాణం కొనసాగిస్తు మహిళలు పుట్టిళ్లకు చేరుకుని అన్న, దమ్ములకు చెల్లలు,అక్కలు రాఖీ కట్టి అన్నచెళ్ళల్ల అనుబంధాలను చాటుకున్నారు. ఇదిలా ఉంటే రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు, చీరేసారేలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మరి కొంత మంది భక్తులు పరుశరాముని విగ్రాహాల వద్ద కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు సమర్పించారు.కోరిన కోరికలు నెరవేరాలని కోరుతూ ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులు బోనాలతో వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేపట్టి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యంను బోనంగా సమర్పించారు.కార్యక్రమంలో అర్చక స్వాములు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** మండల వ్యాప్తంగా ప్రజలు రాఖీ పౌర్ణమి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆడపడుచులు రాకతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఆయా గ్రామాలలో సోదరీమణులు సోదరులకు రాఖీ కట్టడం జరిగింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా సాగర్ హైవే మాల్ మార్కెట్లో రాఖీల దుకాణాలు ఆడపడుచులతో నిండిపోయినాయి. అదేవిధంగా స్వీట్ దుకాణాలు ఎక్కిరిసి పోయినాయి.

# అయ్యప్పస్వామి దేవాలయంలో మొదటి వార్షికోత్సవ వేడుకలు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలో శ్రీధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం నందు స్వామివారి మొదటి వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు, హోమాలు వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి,చిన్న వెంకటరెడ్డి, శ్రీధర్, సీతారాంరెడ్డి, ఎస్ఐ రవీందర్‌నాయక్, సత్యనారాయణరెడ్డి, గణేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, దుర్గారావు, సురేష్, వెంకటరమణారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, వీరయ్య,లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్, జంగయ్య, శ్రీనివాసరావు,నాగిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, రాంరెడ్డి, కనకారెడ్డి,వీరారెడ్డి, శావయ్య, శివశరణ్‌రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, శివన్నగూడ ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, అజ్జిలాపురం తాజా మాజీ సర్పంచ్ దండెటికర్ అనసూయ అంజయ్య, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమ చంద్రశేఖర్, యరగండ్లపల్లి మాజీ సర్పంచ్ శాంతమ్మ వెంకటయ్య, ట్యాక్స్ డైరెక్టర్ పగడాల లింగయ్య, బాయ్ కాడి ఏడుకొండల గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, మాధగోని మహేష్, బిచ్చునాయక్, మాజీ ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, అందుగుల ముత్యాలు, మారగోని వెంకటయ్య, సిరుపంగి శ్రీనివాస్, బడేటి వెంకటేష్, గ్యాల వెంకటేష్, వల్లపు భాస్కర్, మేతరి శంకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి శంకుస్థాపన




నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలో శనివారం నాడు స్థపతి మోతిలాల్ నాయక్, ఆలయ పూజారి గొట్టిముక్కల గణేష్ శర్మ సమక్షంలో ‘మన ఊరు మన గుడి-నేరడుగొమ్ము’ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ యొక్క కార్యక్రమంతో గుడి నిర్మాణానికి సంబందించిన పనులు మొదలైనట్టని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు అందరికీ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. దాతల సహకారంతో గుడి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.తదనంతరం కమిటీ సభ్యులు అందరు కలిసి స్థపతి మోతిలాల్ నాయక్‌కు, ఆలయ పూజారి గణేష్ శర్మకు శాలువాతో సన్మానించారు. స్థపతి మాట్లాడుతూ ఈ యొక్క బృహత్ సంకల్పాన్ని అందరు ముందుకు తీసుకు పోయి గుడి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని వచ్చే సంవత్సరం శ్రావణ మాసం వరకు ప్రారంభం కావాలని ఆకాంక్షించారు.ఈ యొక్క కార్యక్రమంలో స్థపతి మోతిలాల్ నాయక్, ఆలయ పూజారి గొట్టిముక్కల గణేష్ శర్మతో పాటు ‘మన ఊరు మన గుడి-నేరడుగొమ్ము’ కమిటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి,సమన్వయ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు,ఉప కోశాధికారులు,గౌరవ సలహాదారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

10-08-2025 ఆదివారం

# నవీన విద్యకు.. నవోదయం



నల్లగొండ, మేజర్‌న్యూస్ ప్రతినిధి : పుస్తకాలతో దోస్తీ.. సాంకేతికత వెంట పరుగు.. తరగతి గదిలో పాఠాలు.. ప్రయో గశాలలో పరిశో ధనలు.. ఆరోగ్యకర ఆహా రం.. సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం.. లోటు లేని సౌకర్యాలు.. చింతలు లేని వసతులు.. అదనంగా చిత్రలేఖ నం.. నేర్చుకుంటామంటే సంగీతం.. చెంతనే విజ్ఞాన భాండాగారం.. ఇవన్నీ మేళవించిన విద్యాసంస్థలు.. జవహర్ నవోదయ విద్యాలయాలు. ప్రతిభావంతులైన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సంపూర్ణ విద్యనందించేందుకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవోదయ విద్యాసంస్థలు లక్ష్యసాధనలో సత్ఫలితాలనిస్తున్నాయి. ఆరు నుంచి పన్నెండో తరగతి వరకు ఉచిత, విద్య, వసతి సదుపాయాలు కల్పిస్తున్న ఈ విద్యాలయ నల్లగొండ జిల్లా చలకుర్తిలో ఉంది. వచ్చే ఏడాది నుంచి సూర్యాపేట కొలువుదీరనుంది. 2026-27లో ఆరో తరగతిలో ప్రవేశానికి విద్యాలయ సమితి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. గడువు ఈ నెల13 వరకు పొడిగించింది.

***అందుబాటులో 120 సీట్లు..***

ఏటా ప్రవేశ పరీక్ష ద్వారా ఉమ్మడి జిల్లాకు చెందిన 80మంది విద్యార్థులను చలకుర్తి విద్యాలయంకు ఎంపిక చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సూర్యాపేట జిల్లాలోనూ నవోదయ విద్యాల యం స్థాపిస్తున్న నేపథ్యంలో మరో 40 మందిని అదనంగా ఎంపిక చేయనున్నారు. ఒకే ప్రవేశ పరీక్ష ద్వారా ఉమ్మడి జిల్లాలో 120 మందికి ప్రవేశ అవకాశం లభించింది. ఏ జిల్లా విద్యార్థులు ఆ జిల్లాలో పోటీపడ తారు. సూర్యాపేట నవోదయ విద్యాలయాన్ని జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్ భవనంలో తొలి ఏడాది తరగతులు నిర్వహిస్తారు.

***ప్రవేశ పరీక్ష ద్వారా అర్హత..***

జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేం దుకు అర్హులు. 3, 4, 5 తరగతులను కచ్చితంగా అదే జిల్లాలో చదివి ఉండాలి. మే 1, 2014- జులై 31, 2016 మధ్య జన్మించి ఉండాలి. 'బోధనతోపాటు కంప్యూటర్ విద్య ఉంటుంది. మధ్యాహ్నం వరకే తరగతు లుంటాయి. సాయంత్రం చదువు, ఆటలకు సమయం కేటాయిస్తారు. విశాల క్రీడా ప్రాంగణంలో ఆటలు, ఎన్‌సీసీ, స్కాట్స్ అండ్ గైడ్స్ సదుపా యాలుంటాయి. చిత్రలేఖనం, సంగీతంలో శిక్షణ ఇస్తారు. విద్యార్థులకు రోజుకోరకమైన అల్పాహారం ఇస్తారు. వేర్వేరు వసతి గృహాలు ఉంటాయి.'

# మునుగోడులో ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటి రెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మునుగోడు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలేపారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వృద్ధులకు,పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాల్లో ఆపరేషన్‌లు చేస్తూ వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతున్న సేవ మూర్తి అని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, మాజీ సర్పంచ్ పందుల నరసింహ, మార్నేని గ్రెగొరీ,జాల మణి, బెల్లీ పూర్ణ యాదవ్, తీర్పారి ఆంజనేయులు, దుబ్బ ప్రభాకర్ ,పందుల గంగాధర్, తది తరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవించిన, అమ్మిన జైలుకెల్లాల్సిందే...!

## - నల్లగొండ డిఎస్పి కే.శివరాం రెడ్డి

## - 14వ వార్డు మర్రిగూడలో సీసీ కెమెరాలు ఏర్పాటు - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

***నల్లగొండ జిల్లా బ్యూరో***

యువత గంజాయి సేవించిన, అమ్మిన జైలుకెల్లాక తప్పదని నల్గొండ డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం రాత్రి నల్గొండ పట్టణ పరిధిలోని 14వ వార్డు మర్రిగూడలో జేరిపోతుల గోపాల్ గౌడ్ సహకారంతో రూ.1.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా లను సిఐ రాఘవరావు, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మర్రిగూడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ కే.శివరాం రెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాలతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన గోపాల్ గౌడ్ ను అభినందించారు.యువత చెడు మార్గాల వైపు మళ్లీ తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. గతంలో గంజాయి అమ్మిన వాళ్లని అరెస్టు చేశామని ఇప్పుడు గంజాయి సేవించిన వారిని కూడా అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. గ్రామంలో గంజాయి ఎవరెవరు సేవిస్తున్నారో పోలీసు శాఖ వద్ద వివరాలు ఉన్నాయని వివరించారు. ఇప్పటికైనా వారంతా గంజాయి సేవించడం మానుకోవాలని సూచించారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి సహకారంతో మర్రిగూడ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగా చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. యువత గంజాయి సేవిస్తూ గ్రామానికి చెడ్డ పేరు తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాఘవరావు, రూరల్ సీఐ సైదా బాబా, మాజీ కౌన్సిలర్లు బొజ్జ శంకర్, జేరిపోతుల అశ్విని భాస్కర్ గౌడ్, జేరిపోతుల గోపాల్ గౌడ్,గురిజ వెంకన్న, నాగిరెడ్డి, మహేష్, అనిల్ కుమార్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కోదాడ అభివృద్ధిలో మరో మణిహారం

## - 50 కోట్లతో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు

## - కెఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల స్థలంలో 19 ఎకరాల 12 కుంటల స్థలం కేటాయింపు

## - 6 నుంచి 12 వరకు మొట్టమొదటి సిబిఎస్‌సి ఈ స్కూల్

## - ఎమ్మెల్యే పద్మావతి విజ్ఞప్తితో మంత్రి ఉత్తమ్ కృషితో మంజూరు


## - వర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు, మేధావులు విద్యార్థులు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గం అభివృద్ధిలో మరో మణిహారం చేరింది. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి విజ్ఞప్తితో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషితో కేంద్ర ప్రభుత్వం నుండి జవహర్ నవోదయ విద్యా లయం మంజూర అయింది. ఇందుకోసం 50 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జవహర్ నవోదయ విద్యాల యం నిర్మాణానికి కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉన్న కేఆర్ డిగ్రీ కళాశాల స్థలం లోని 19 ఎకరాల 12 కుంటల భూమిని కేటాయించి నట్లు తెలిపారు. ఈ విద్యాలయాన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. విద్యాలయం పూర్తయితే రూరల్ ప్రాంతాల్లోని విద్యార్థులకు గొప్ప వరంగా ఉపయోగపడుతుంది. ఆరో తరగతి నుండి 12వ తరగతి వరకు పూర్తి రెసిడెన్షియల్ తో పాటు కావలసిన పుస్తకాలు, యూనిఫామ్ లు, సూసు, కాస్మోటిక్ తో సహా అన్ని ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. విద్యాలయ ప్రాంగణంలోని ఉపాధ్యాయులకు విద్యార్థులు ఆస్తులు వసతి భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ విద్యాలయంలో సీటు సాధించాలంటే మెరిట్ ఆధారంగానే ఉంటుందని తెలిపారు. దీంతో కోదాడ నియోజకవర్గం ప్రజలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

## ఎమ్మెల్సీ శంకర్‌నాయక్




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ విద్యానగర్ కాలనీలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ స్వగృహం యందు ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల 9 మందికి 7 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను. లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలకు సంబంధించిన అధ్యక్షులు కాకునూరీ బసవయ్య గౌడ్, మాలి కాంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పల సైదులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్ అలీ, బక్కరెడ్డి, చలపతిరావు, కోటేశ్వరరావు శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, జవహర్, నెహ్రు,నాగరాజ్, హరీష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.